ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 30 మార్చి, 2024 | పేజీలు : 05

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికల జోరు

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం ఎంపీటీసీ గాలి పెల్లి సువర్ణస్వామి, రుద్రవరం గౌడ సంఘం అధ్యక్షుడు పార్వతి వేణు, నాగుల మనోహర్, రుద్రవరం గౌడ సంఘం యువత అధ్యక్షుడు గాలి పెల్లి బాబు, వంకాయల మహేష్ ల ఆధ్వర్యంలో సుమారు 200 మంది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.



# వరి కాపాడుకునేందుకు చివరి ఆశలు

### పంటలు కాపాడుటకు కర్ర స్తంభాలతో 600 మీటర్ల దూరంలో బోర్లు
### అడుగంటుతున్న భూగర్భజలాలు
### ఎండుతున్న పంటలు
### కరువు కోరల్లో రైతులు

**ప్రజాపక్షం/ముత్తారం:** చివరిపంటలను కాపాడుకునేందుకు మానేరు ప్రభావిత గ్రామాల రైతులు రోజురోజుకు నాన్న ఇబ్బందులు పడుకుంటూ పంటలు కాపాడుకునే ప్రయత్నాలు చేసుకుంటూనే ఉన్నారు. మానేరు వాగులో సాగునీటి కోసం వేసిన బోర్లు ఎత్తి పోవడంతో రైతులు చేసేది ఏమీ లేక 600 మీటర్ల దూరం వైపు పైపులైన్లు ఏర్పాటు చేసుకుంటూ విద్యుత్ సరఫరా కోసం కర్ర స్తంభాలను సైతం ఏర్పాటు చేసుకొని పంటలు కాపాడుకునేందుకు చివరి ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ పంటలు పండుతాయో లేదే అన్న దిగులతో మండల రైతులు ఆందోళన చెందుతున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని రైతుల పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే మండలంలోని సీతంపల్లి, ఇప్పలపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లోని రైతులు కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. ఈ ఏడాది ఎస్సారెస్పీ కెనల్ వాటర్ రాక పోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీనికి తోడు మానేరు వాగులో ఇసుక తవ్వకాలు చేపట్టడంతో రోజురోజుకీ నీటినిల్వలు తగ్గిపోతున్నాయి. ఇప్పటికే మండలంలోని కొన్ని గ్రామాల్లో సాగునీరు తోపాటు తాగునీటి కష్టాలు కూడా మొదలయ్యాయి. ఒకపక్క నీళ్లు లేక పంట పొలాలు సైతం ఎండుతున్నాయి. తాజా పరిస్థితులతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు పంటలను కాపాడుకోవడానికి నానా అగచాట్లు పడుతున్నారు. మానేరు పరివాహ గ్రామాలు ఓడేడు, ముత్తారం, ఖమ్మం పల్లి, పారుపల్లి, అడవి శ్రీరాంపూర్ గ్రామాల రైతులు ఎక్కువ శాతం మానేరు వాగు లోని బోర్లు ద్వారా తమ పంటలకు సాగునీరు అందించుకుంటూ పంటలు పండించుకుంటారు. కానీ ఈ సంవత్సరం వరి పంట పొలాలు పొట్టదశకు చేరుకున్న సమయానికి సాగు నీటి బోర్లు ఎత్తి పోవడంతో రైతులు చేసేదేమీ లేక సుమారు మానేరు వాగు నుండి 400 నుండి 600 మీటర్ల దూరం వరకు పైపులైన్లు ఏర్పాటు చేసుకొని బోర్లను 40 నుండి 80 మీటర్ల లోతు వరకు సాగునీటి కోసం బోర్లు వేయించుకొని వేలాదిరూపాలు ఖర్చు చేసుకున్నప్పటికీ తమ పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందన్న ఆశ లేకుండా పోతుంది.! రోజురోజుకు సాగు నీటి బోర్లు మానేరులో ఎత్తిపోవడంతో తమ పంటలు ఎలా కాపాడుకోవాలో అంటూ దిక్కుతోచని పరిస్థితిలో రైతులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి చివరి దశకు చేరుకున్న తమ వరి పంటలకు సాగునీరు అందించి ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డిని కలసిన మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణ ముఖ్య మంత్రి సీఎం రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో కలసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద ఎంపీ అభ్యర్థి అత్రం సుగుణ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.అనంతరం జ్ఞాపికను అందజేశారు. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఆత్రం సుగుణ ను ప్రకటించినందుకు సిఎం కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ.పి.సి.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ తదితరులు ఉన్నారు..



## పార్లమెంటు ఎన్నికల జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/రామగిరి :** తెలంగాణ ఐటి భారీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా నియమితులైన దుద్దిల్ల శ్రీధర్ బాబును రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్లలో శుక్రవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మంథని అసెంబ్లీ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామగిరి మండల కాంగ్రెసు పార్టీ ప్రచార కమిటీ చైర్మన్.ఎక్స్ ఎంపీటీసీ,ముస్త్యాల శ్రీనివాస్ ,ఎంపీటీసీ కొప్పుల గణపతి, ఆరెల్లి మహేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం రైతులతో కలిసి బిజెపి ధర్నా



**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి నియోజకవర్గంలోని పంట పొలాలకు సాగునీరు అందించాలని గంగాధర మండలంలోని కురిక్యాల వద్ద వరద కాలువ బ్రిడ్జిపై శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారిపై రాస్తోరోకో నిర్వహించారు. నియోజకవర్గం సాగు నీరు పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్ మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సాగు నీరు కోసం ఆందోళన చేసిన ఎమ్మెల్యే సత్యం ఇప్పుడు పంటలు ఎండిపోతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మరింత పంట నష్టం జరగకముందే వెంటనే వరద కాలువ ద్వారా పంటలకు నీరందించి రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి మరింత ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కాగా బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షుడు కోల అశోక్, రవీందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, గుండారపు సంపత్, బిజెవైఎం నాయకులు, కిసాన్ మోర్చా కార్యదర్శులు పంజాల ప్రశాంత్, రేండ్ల శ్రీనివాస్, గుండేటి మల్లేశం, వొడ్నాల రాజు, పర్శరాములు, దాసరి ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, మొగిలి పాలెంట తిరుపతి, ఆకుల మనోహర్, తాళ్ల రాజశేఖర్, దయ్యాల ప్రణయ్, అనిల్ కుమార్, ఏట్టపు అజయ్ కుమార్, చిందం ఆంజనేయులు, దేశెట్టి శ్రీనివాస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అఖిల్ గుండెపోటుతో మృతి



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఖాజా సైఫుద్దీన్ అఖిల్ శుక్రవారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణతో పాటు పలువురు జిల్లా నేతలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగల కార్యకర్తగా, మైనార్టీ నాయకుడిగా గుర్తింపు పొందిన సయ్యద్ అఖిల్ మరణంతో కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. యువకుడైన సయ్యద్ అఖిల్ ఈ విదంగా తమకు దూరమవుతారని ఊహించలేదని, అఖిల్ మరణం ఆ కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని, అఖిల్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించాలని ప్రార్థిస్తున్నామని నేతలు తెలిపారు.

## ఆశావర్కర్ రాజేశ్వరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పని ఒత్తిడి కారణంగా వడదెబ్బ తగిలి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామానికి చెందిన కవ్వంపల్లి రాజేశ్వరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించినప్పుడు మట్టి ఖర్చులు తదితర సౌకర్యాలు కల్పించాలని అనేక ప్రభుత్వాలపై పోరాటాలు చేసినా అధికార పార్టీ నిర్లక్ష్యం, ప్రతిపక్ష పార్టీల హామీలతోనే కాలం గడిచిపోయిందన్నారు. అయినప్పటికీ ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కావడం లేదన్నారు. పనులు పెరుగుతూ వయస్సు రీత్యా ఆరోగ్య సమస్యలు పెరుగుతుండగా మరణాలు పెరుగుతున్నాయన్నారు. గత పాలకులు సమ్మె కాలంలో మట్టి ఖర్చులు రూ.50వేలు, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆశావర్కర్ల డిమాండ్లను అన్ని పరిష్కారం చేస్తామని ఎన్నికల్లో లబ్ధి పొంది విస్మరించిందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, మరణించిన ఆశా కార్యకర్త రాజేశ్వరి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా , కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి రాజేశ్వరి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత, తిమ్మాపూర్ మండలం ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నాయిని రజిత, ప్రధాన కార్యదర్శి వెంకట లక్ష్మి , నాయకులు విజయ, స్వప్న, శ్వేత, రజిత, అంజలి తదితరులున్నారు.

## బిఆర్‌ఎస్‌కు ద్రోహం చేసిన కెకె, కడియం చరిత్ర హీనులు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కెసిఆర్ బిక్షతో అనేక పదవులు పొందిన కేశవరావు, కడియం శ్రీహరిలు అధికారం కోల్పోయిన తర్వాత బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాల్సింది పోయి రాజకీయ పబ్బం కోసం రంగులు మార్చే ఊసరవెల్లి లాగా కాంగ్రెస్‌లో చేరారని బిఆర్ఎస్ కొత్తపెల్లి మండల వైస్ ఎంపిపి తిరుపతి నాయక్ విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన ఇరువురు చరిత్రహీనులుగా మిగిలిపోతారని దుయ్యబట్టారు. కేశవరావు, కడియం శ్రీహరిలను తెలంగాణ ప్రజలు రాజకీయ బొంద పెట్టాలని, ఇలాంటి రాజకీయ బిక్షగాళ్లను తెలంగాణ పొలిమేర నుంచి తరిమి కొట్టాలని కోరారు. పదేళ్ల పాటు అనేక పదవులు పొంది కష్టకాలంలో ఉన్న పార్టీని బదనాం చేస్తూ కాంగ్రెస్‌లో చేరడం అంటే నీచసంస్కృతికి నిదర్శనమన్నారు. ద్రోహులు ఎంతమంది పార్టీ మారినా బిఆర్‌ఎస్‌కు ఒరిగేదేమీ లేదన్నారు. బిఆర్‌ఎస్‌కు ఉక్కు కవచంలా తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యత్వానికి తక్షణమే రాజీనామా చేసి పార్టీ మారాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తెలంగాణ ప్రజల సత్తా చాటాలన్నారు. బిఆర్ఎస్ ప్రతిష్ట కాపాడుకునేందుకు పార్టీ ద్రోహులకు తగిన గుణపాఠం చెప్పాలంటే పార్లమెంటులో అత్యధిక సీట్లు వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల వలె పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సోలార్ ఫ్యాన్ టోపీని అందజేసిన రాంబాబు



**ప్రజాపక్షం/హుజురాబాద్:** వేసవి కాలంలో వేడిమి నుండి ఉపశమనం పొందేందుకు కాంగ్రెస్ వీరాభిమాని సాదుల రాంబాబు దుబాయ్ నుండి తెప్పించిన ప్రత్యేకమైన సోలార్ ఫ్యాన్ పరికరంతో క్యాప్‌లో ఇమిడి ఉండే విధంగా సోలార్ ఫ్యాన్ తయారు చేసి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్‌కు సింగపూర్‌లోని తన నివాసంలో బహుకరించారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోలార్ ఫ్యాన్ టోపిని ఉగాది సందర్భంగా అందజేసేందుకు అవకాశం కల్పించాలని ప్రణవ్‌కు కోరారు. వెంటనే స్పందించిన ప్రణవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ తీసుకుని సోలార్ ఫ్యాన్ టోపిని బహుకరించే విధంగా ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.

## విద్యావిషయక ప్రదర్శన పోషకుల అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం విద్యావిషయక ప్రదర్శన పోషకుల అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానవక్త డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కారంతో కూడినటువంటి విద్య అవసరమని, అది శ్రీ సరస్వతి శిశు మందిరంలో లభిస్తుందన్నారు. విద్యార్థులలో సంస్కారాలు నింపుటలో ఆచార్యులతో పాటు తల్లిదండ్రుల బాధ్యత ఉంటుందన్నారు. అనంతరం చిన్నారులచే సూర్య నమస్కారాలు, యోగా చాప్, కోలాటం, చిరుతల భజన ప్రదర్శనలతో పాటు వివిధ రకాలైన విద్యావిషయక సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ల రాజమౌళి, డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కన్నెబోయిన తిరుపతి, పాఠశాల సమితి ప్రబంధకరిణి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజిరెడ్డి, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, సభ్యులు గుండా తిరుపతయ్య, బాదం రమేష్, రావికంటి నీలకంఠం, బుర్ర శివయ్య, దొంతుల రాజకుమార్, గర్రెపల్లి నిరూపరాణి, ఆవాసం, ప్రధానాచార్యులు పొల్సాని సుధాకర్‌రావులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** హుజురాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎన్నికైన గోస్కుల శ్రీనివాస్‌ను కెడిసిసిబి జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి జెకె, నాయకులు చిరంజీవి, తిరుపతిలు ఘనంగా సన్మానించారు.

## రెనీ హస్పిటల్ వారిచే ఉచిత వైద్యశిబిరం



**ప్రజాపక్షం /ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపరి పట్టణంలో శుక్రవారం కరీంనగర్ లోని రెనీ ఆసుపత్రి వైద్యులచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 250 మంది ని పరీక్షించిన వైద్యులు రూ.లు15వేల విలువగల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కు రవీందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, ఆర్ ఎంపి వైద్యులు వేముల నరేష్, ఆసుపత్రి వైద్యులు డా. ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మల్లాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెట్‌పల్లి అసిస్టెంట్ రిజిస్టర్ ఎండి. సిద్దిక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేందర్, పిఎసిఎస్ సీఈవో, సిబ్బంది రవి, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## సిరిపూర్ పిఎసిఎస్‌లో మహాసభ



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని సిరిపూర్‌ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బద్దం అంజిరెడ్డి అధ్యక్షతన మహాసభను శుక్రవారం కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ మహాసభలో ఏజెండాలో చేర్చిన 9 అంశాలపై పాలకవర్గ సభ్యులతో చర్చించి తీర్మాణాలు చేశారు. సంఘం నందు క్రాప్ లోన్స్, ఎల్‌డి లోన్స్ పై సభ్యులకు వివరించారు. సంఘంలో ఉన్న రెండు కోట్ల 39లక్షల రూ.ల డిపాజిట్లు తిరిగి ఇవ్వడంలో ఏర్పడిన సమస్యలపై వివరించారు. సంఘంలో నిల్వ ఉన్న ఎక్స్‌పైరీ ఎరువుల నిలువలను తొలగించుటకు ఆటో మీద మిగతా అంశాలపై చర్చించి తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు రెండవ రోజు గండి హనుమాన్ ఆలయ ప్రధాన అర్చకుడు మాధవాచార్యులు కరములచే వేద మంత్రోచ్చరణల మధ్య రెండవ రోజు అగ్ని ప్రతిష్ట ధ్వజారోహణం, ధ్వజ పటాధివాసం, హోమం, తీర్థప్రసాద వినియోగం, నిత్య హోమం, కార్యక్రమాలను చేపట్టారు. కాగా శనివారం రోజున లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసి మహా అన్నదానం స్వీకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. పాల్గొన్నవారిలో కమిటీ చైర్మన్ రాజన్న, సభ్యులు రమేష్, తుకారాం, స్వామి, మహేష్, రమేష్, నారాయణ, శివరాజం, ఆశన్న, హనుమాన్ దీక్షా స్వాములు భక్తులు తదితరులు ఉన్నారు.

# సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు అండగా ఉంటా

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః** పెద్దపల్లి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ప్రచారంలో స్పీడ్ ను శుక్రవారం రోజున రామగుండం నియోజకవర్గంలోకేశోరామ్ సిమెంటు కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు అండగా ఉంటానని పెద్దపల్లి ఎంపీ బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. రామగుండం నియోజకవర్గంలోశుక్రవారం ఉదయం కేశోరామ్ సిమెంటు వద్ద గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ గౌమాసే మాట్లాడుతూ కేశోరామ్ సిమెంటు కార్మికుల సమస్యలు పార్లమెంటులో ప్రస్తావిస్తానని, కార్మికులకు నిత్యం తాను అండగా ఉంటానని ,ఇక్కడ పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, పర్మినెంట్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని, ఇక్కడ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుకున్నానని, ఖచ్చితంగా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని తెలిపారు. ఉపాధి హామీ కూలీలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే ఉపాధి హామీ కూలీలకు న్యాయం జరుగుతుందని, కాబట్టి బిజెపికి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు శ్రీరాం ప్రసాద్, దేవేందర్, మెరుగు నరేష్, తిప్పరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అపోహలు వీడండి - రక్త దానం చేయండి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః** నిర్మల్ జిల్లా కేంద్రంలో గల స్థానిక బాగులవాడకు చెందిన సముందర్ పెల్లి భాస్కర్ అనే వ్యక్తి నదరు మహిళాకు ఆపరేషన్ అత్యవసర నిమిత్తం రక్తం అవసరం పడగా అడప నవీన్ అనే వ్యక్తి నదరు వ్యక్తికి చరవాణి ద్వారా విషయం తెలుసుకొని రక్తదానం చేసి పలువురికి అదర్శనంగా గా నిలిచాడు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ అడప నవీన్ తదితరులు పాల్గొన్నారు

## మూడవ రోజున కొనసాగుతున్న ఉత్సవం



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవంలో భాగంగా మూడవ రోజున ఉదయం పరివార దేవతార్చన, బలిహరణ, సాయంకాలం సదస్యము, బలిహరణ కార్యక్రమం నిర్వహించారు. విశేషంగా వీరసేవ జంగమ అర్చకులుచే నిర్వహించబడుతున్న బలిహరణ గద్యం ద్వారా స్వామివారిని స్తుతిస్తూ ఆలయ ప్రాకారములు వీరు వేస్తున్న ఖడ్గాలను భక్తులు ఆసక్తిగా చూస్తూ తన్మయత్వం పొందుతున్నారు. ప్రతి శివ కళ్యాణం మహోత్సవ సందర్భంగా ఐదు రోజులపాటు వీరసేవ జంగమార్చకులచే క్షేత్రపాలకుడైన వీరభద్ర స్వామిని స్తుతించడం వీరశైవ జంగమయ్యల ప్రవృత్తి శివ కళ్యాణ మహోత్సవాలు ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న సందర్భంగా క్షేత్ర పాలకుని ఆరాధన ద్వారా కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేస్తారు.

## సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయికీ ఎంపికెన జిల్లా క్రీడాకారులు



**ప్రజాపక్షం/నేరడిగొండః** ఈ నేల తేది 14 నుండి 16 వరకు నేరడిగొండలో జరిగిన సబ్ జునియర్ సాఫ్ట్ బాల్ బాలికల రాష్ట్రస్తాయి పోటీలో ఉత్తమా ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలో కీ కేజీబీవీ విద్యార్థులు శ్రీలేఖ అర్షిత,ఎం.అరుషి, జెపిఎస్ఎస్ నేరడిగొండ బాలుర విభాగంలో 23 నుండి 24 తేదీలో నల్లగొండ జిల్లాలోని జరిగిన సబ్ జునియర్ సాఫ్ట్ బాల్ రాష్ట్రస్తాయి పోటీలో ఆదిలాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానం పొంది. ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు, డి.వెంకటేష్,టి.ఎస్.డబ్ల్యు,ఆర్.ఎస్ బి ఇచ్చోడా టి.ఇంద్రజీత్ 8వ తరగతి. ఎస్.ఆర్.డి.జే స్కూల్ ఆదిలాబాద్. ఈ క్రీడాకారులు ఈ నెల 28 నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు మహారాష్ట్రలో ఔరాంగబాద్ లో జరిగే సబ్ జునియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ 2324లో పాల్గున్నట్లు తెలంగాణ జట్టు తరుపున ఆడానున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోడం జ్యోతిరామ్,అసోసియేషన్ సభ్యులు తిరుమల్లేస్,నాగరాజు,మెహన్ రాధే శ్యామ్ వీరిని అభినందనలు తెలిపారు.

## తెలంగాణ బాలికల జట్టుకు కోచ్‌గా అఖిల



**ప్రజాపక్షం/నేరడిగొండః** మండల కేంద్రనికి చెందిన వౌరగంటి అఖిల ఎన్.ఐ.ఎస్ సాఫ్ట్‌బాల్ కోచ్ గా పంజాబ్ లోని పాట్యాలలో శిక్షణ పూర్తి చేసుకుంది. మహారాష్ట్రలో ఔరాంగబాద్ లో జరగబోయే 36వ జాతీయ స్థాయి సబ్ జునియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో తెలంగాణ సాఫ్ట్‌బాల్ బాలికల జట్టుకు వౌరగంటి అఖిల ను కోచ్ గా ఎంపిక చేసినట్లు రాష్ట్ర సాఫ్ట్ బాల్ ప్రధాన కార్యదర్శి కె.నవీన్ కుమార్,కె.శొభన్ బాబు తెలిపారు.

## బార్ అసోసియేషన్ మహిళా కార్యవర్గానికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః** నిర్మల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన కవిత రెడ్డి,లైబ్రరీ సెక్రటరీ గా ఎన్నికైన అర్చన, ను పలువురు న్యాయవాదులు శుక్రవారం పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన వీరిని స్థానిక కోర్టు ఆవరణలో మహిళా న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వీరి ఎంపికకు కృషి చేసిన తోటి న్యాయవాదులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన పంచాంగం ఆవిష్కరణ..



**ప్రజాపక్షం/వేములవాడ:** శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగ ఆవిష్కరణకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఆహ్వానించిన రాజన్న సిరిసిల్ల జిల్లా డిడిఎన్ఎస్ అర్చకులు ఏప్రిల్ 2 నా రాజన్న సిరిసిల్ల జిల్లా డిడిఎన్ఎస్ అర్చక జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి, క్రోధి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా రావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య స్కీమ్ అర్చకులు శుక్రవారం రోజు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చక కార్యవర్గ గౌరవ అధ్యక్షులు కొండమాచారి, అధ్యక్షులు వెంగళ సంతోష్ చారి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణాచారి, కోశాధికారి వెంకటాచారి, ముఖ్య సలహాదారులు గొంగళ్ళ రవికుమార్, గొంగళ్ళ ఉమాశంకర్, మరిపల్లి సీతన్న శర్మ, కార్యవర్గ సభ్యులు కొడెం వెంకన్న, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ రాజేశ్వరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పని ఒత్తిడి కారణంగా వడదెబ్బ తగిలి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామానికి చెందిన కవ్వంపల్లి రాజేశ్వరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించినప్పుడు మట్టి ఖర్చులు తదితర సౌకర్యాలు కల్పించాలని అనేక ప్రభుత్వాలపై పోరాటాలు చేసినా అధికార పార్టీ నిర్లక్ష్యం, ప్రతిపక్ష పార్టీల హామీలతోనే కాలం గడిచిపోయిందన్నారు. గత పాలకులు సమ్మె కాలంలో మట్టి ఖర్చులు రూ.50వేలు, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆశా వర్కర్ల డిమాండ్లను అన్ని పరిష్కారం చేస్తామని ఎన్నికల్లో లబ్ది పొంది విస్మరించిందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, మరణించిన ఆశా కార్యకర్త రాజేశ్వరి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా , కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి రాజేశ్వరి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత తదితరులున్నారు.

## ఈ నెల 31న చలోఢిల్లీ కార్యక్రమం




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః** ఢిల్లీ ముఖ్యమంత్రి అరెస్టుకు నిరసనగా ఈ నెల 31న ఢీల్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్మల్ పట్టణంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ క్రేజీవల్ అక్రమ అరెస్టు ను నిరసిస్తూ మార్చ్ 31న చలో ఢిల్లీ కార్యక్రమం రామ్ లీలా మైదానంలో నిర్వహించడం జరుగుతుంది. బడుగు బలైన పేద ప్రజలకు విద్యార్థులకు నాణ్యమైన విద్యా,వైద్యం అందించడంలో ఢిల్లీ ముఖ్యమంత్రి దేశంలో ముందు వరుసలో ఉన్నారు. అని అన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో పోలిస్తే అరవింద్ క్రేజీవాల్ పరిపాలన బాగుంది అని గౌరవంగా చెప్పవచ్చు ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ దుకుడు పెంచింది ఢిల్లీ ముఖ్యమంత్రిని ఎన్నికలలో వాళ్ళని తట్టుకోవడం చాలా కష్టమని లేనిపోని కేసులను బనాయించి ఎలాగైనా ఎన్నికలలో ప్రచారాన్ని అడ్డుకోవాలని బిజెపి భావిస్తుందని చెప్పవచ్చు.బడుగు బలన పేద ప్రజలకు సమస్యలు పరిష్కారంలో ముందుకు వెళితే నరేంద్ర మోడీ ప్రభుత్వం తట్టుకోవడం లేదని చెప్పవచ్చు బిజెపి పాలిత రాష్ట్రాలలో విద్య,వైద్యం అందక అల్లాడిపోతున్నారు.లేనిపక్షంలో భవిష్యత్తులో త్రివమైన పరిమాణాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు.

## జిల్లా స్థాయి కరాటే పోటీలను ప్రారంభించిన డీసీసీ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః** నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో శుక్రవారం జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే ఎంపిక పోటీలను డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలను చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చిన్నారుల ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. చిన్న నాటి నుండి వీటిపట్ల విద్యార్థులు ఆసక్తి చూపాలని అన్నారు. కరాటేలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పథకాలు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ నాయకులు తేజేంద్ర సింగ్ భాటియా, భూషణ్, పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నరేష్, చిన్ను రవికుమార్,గణేష్, ప్రశాంత్ తదితరులున్నారు.

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఎన్నిక



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 25 సంవత్సరానికి గాను అధ్యక్ష కార్యదర్శులుగా లకిడి భాస్కర్ ,కోటగిరి శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారి చంద మొగిలి పేర్కొన్నారు గురువారం సాయంత్రం జిల్లా కేంద్ర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా అల్లాడి ఫణి కుమార్, సంయుక్త కార్యదర్శిగా టి .అశోక్ లైబ్రరీ సెక్రటరీగా బొంకూరి సంతోష్, కోశాధికారిగా సురేందర్ గౌడ్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శిగా బర్ల రమేష్ బాబులు ఎన్నిక కాగా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పుట్ట రవికుమార్ ,ఆసరి రమేష్, వడ్లకొండ రమేష్ ఎన్నికయ్యారు వీరి ఎన్నిక పట్ల పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ వైద్యురాలుగా అవార్డు అందుకున్న డాక్టర్ మనీషా



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః** జిల్లా కేంద్రం లో క్షయ వ్యాధి నివారణలో మెరుగైన వైద్య సేవలు అందించినందుకు గాను నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలిగా ప్రశంస పత్రాన్ని జిల్లా వైద్యాధికారి దన్ రాజ్ చేతుల మీదిగా అందకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసినవారికి ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.

# ప్రజా వ్యతిరేక, మతోన్మాద బిజెపికి తగిన బుద్ధి చెప్పాలి

**ప్రజాపక్షం/నస్పూర్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా, కార్మిక, కర్షక, యువ, విద్యార్థి వ్యతిరేక బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం రోజున శ్రీరాంపూర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి సర్కార్ అనేక ప్రజావ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతుల్ని,కార్మిక వర్గాన్ని, పేదలను నట్టేట ముంచిందని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని తీసుకురావాలనేటువంటి కుట్ర ఒక పక్క సాగిస్తూ, మరో వైపు దేశంలో లౌకిక ప్రజాస్వామిక వ్యవస్థ మీద దాడులు సాగిస్తూ సిఎఎ, ఎన్ఆర్సి లాంటి ప్రమాదకరమైనటువంటి చట్టాలను పార్లమెంట్లో మందబలంతో ముందుకు తీసుకొచ్చి మైనార్టీల మీద దాడులు సాగించడానికి పూనుకుంటుందని ఆరోపించారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు విధుల సమయాన్ని మార్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాజేశ్వరి, ప్రకాష్, చందు, దూలం శ్రీనివాస్, దుంపల రంజిత్ కుమార్, రాజారాం, అశోక్ ఉమారాణి, సమ్మక్క, నగేష్ రమేష్, ఎల్లయ్య, రాజలింగు శ్రీకాంత్, దేవదాసు పాల్గొన్నారు.




## మత సామరస్యాన్ని చాటిన ముస్లిం యువకుడు



**ప్రజాపక్షం/కుంటాల:** మండల కేంద్రంలోని వీర హనుమాన్ మందిరంలో హనుమాన్ స్వాములకు దౌనెల్లి గ్రామానికి చెందిన ఖదీర్ శుక్రవారం ఘనంగా స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటారు.ఎంతో కఠోరమైన హనుమాన్ దీక్ష చేస్తున్న భక్తులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని అభిప్రాయపడ్డారు. కుల మతాలు వేరైనా మానవత్వంతో సమభావనతో మెలగాలని కోరారు.అనంతరం హనుమాన్ భక్తులు ముస్లిం సోదరుడిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందిచారు. గురుస్వామి భుజంగం గణపతి,నవీన్,ఒడ్నాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద రూ.90వేల నగదు సీజ్



**ప్రజాపక్షం/కాసిపేట :** కాసిపేట మండలం సోమగూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్లో శుక్రవారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రూ.90 వేల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బెజ్జూరు మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన తిరుపతి సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.90వేలనగదు సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఆయనపేర్కొన్నారు.

## అల్యూమినియం దొంగతనంపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/కాసిపేట:** కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి 23 కిలోల అల్యూమినియం చోరీకి గురైంది. అల్యూమినియం చోరీకి గురైన విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ శాఖ ఎఇ స్వర్ణలత స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యుత్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

## సూక్ష్మ విరాళాలతో బిజెపికి మద్దతు




**ప్రజాపక్షం/ కాగజ్ నగర్:** సూక్ష్మ విరాళాలతో బిజెపికి మద్దతు తెలపాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మైక్రో డొనేట్ హెల్ప్ మేక్ బిజెపి స్ట్రాంగ్, హెల్ప్ మేక్ ఇండియా స్ట్రాంగ్, సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ సబ్కా ప్రయాస అనే నినాదంతో భారత దేశానికి ప్రాధాన్యతనిచ్చే వారి నుండి సూక్ష్మ విరాళాల ద్వారా బిజెపికి మద్దతు ఇవ్వండి అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు చెనకపురి గణపతి, తాలూకా కన్వీనర్ వీరభద్ర చారి, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, మండల అధ్యక్షులు రన్వీర్ బిస్వాస్, దెబ్బటి శ్రీనివాస్, గౌతరే వెంకటేష్, కొండ తిరుపతి, జాడి మధుకర్, తాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి



**ప్రజాపక్షం/జైపూర్ :** లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించి పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని అధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని చెన్నూరు ఎంఎల్ఎ వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం జైపూర్ మండలంలోనిగ్రామానికి చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి చెన్నూరు శాసన సభ్యులు వివేక్ వెంకటస్వామి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తాజా మాజీ ఉప సర్పంచ్ సాగర్, పలువురు వార్డు సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తలుపులు తెరిచి ఉన్నాయని నాయకులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం ఉంటుందని పార్టీలో చేరి మీ మీ గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నాయకులకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో పెద్దపెల్లి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, మండల సీనియర్ నాయకులు చల్ల సత్యనారాయణరెడ్డి, విశ్వంభ రెడ్డి, రవి గౌడ్, పాత శ్రీకాంత్, నారాయణ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** బాల్య వివాహాలు జరిపిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసిఫాబాద్ తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలం పర్సనంబాల గ్రామంలో బాల్య వివాహం జరిపిస్తున్నారని సమాచారం అందడంతో సంబంధిత అధికారుల సమన్వయంతో గ్రామానికి చేరుకొని వివాహ కార్యక్రమాన్ని నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా అమ్మాయి, అబ్బాయిలకు, వారి తల్లిదండ్రులకు బాల్య వివాహం చేయడం వలన కలిగే నష్టాలను వివరిస్తూ కౌన్సిలింగ్ ఇచ్చారు. అమ్మాయికి 18 సంవత్సరాల వయసు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని వివరించారు. 18 సంవత్సరాల వయసు నిండిన తర్వాత వివాహం జరిపించేందుకు ఇరువురి తల్లిదండ్రులు అంగీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. రాజ్యలక్ష్మి , సిడిపిఓ సదియా రుక్సానా, జిల్లా బాలికా సంరక్షణ అధికారి మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమతో నాన్నకు 3నంది పురస్కారాలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ ప్రభుత్వ అసుపత్రి వైద్యాధికారి డా. వేణుగోపాల కృష్ణ స్వీయ దర్శకత్వంలో నటించిన ప్రేమతో నాన్న ఉత్తమ చిత్రం గా నంది పురస్కారం లభించింది. కుటుంబ విలువలు,భారతీయ సంస్కృతీ, సంప్రదాయలని ఉన్నతముగా చిత్రీకరిస్తూ సమాజం లోని విభిన్నకోణాల్లో వైవిద్యముగా ఆవిష్కరించినందుకు ఉత్తమ దర్శకునిగా డా. వేణుగోపాల్ కృష్ణకు నంది పురస్కారం లభించినది,ప్రేమ,త్యాగం, సంతోషం, బాధ, దుఃఖం భరత నాట్యం, వేద పఠనం వివిధ కోణాల్లో అద్భుత నటన ప్రదర్శించినందుకు సుహాసిని కి ఉత్తమ నటిగా నంది పురస్కారం వరించినది. హైదరాబాద్ లోని రవీంద్ర భారతి, బిర్లా ఆడిటోరియంలో రుద్ర స్టూడియో వారి ఆధ్వర్యంలో లో సినీ ప్రముఖుల ద్వారా ఈ నంది పురస్కారాలను అందచేస్తారు. అని డా. వేణుగోపాల్ కృష్ణ తెలిపారు.




## ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/కడెం:** మండల కేంద్రంలో ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా అత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలంత కలిసికట్టుగా కృషి చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ స్పష్టం చేశారు. అదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా అత్రం సుగుణ పేరు ఖరారు చేయడంపై ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం కడెం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలతో మవేకమైయీా రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతొందన్నరు.ఈ కార్యక్రమంలో ముస్కురాజు, సలీం, పడిగేలభూషణ్, రమేష్, రహీం, రామ్‌రెడ్డి, వాజీద్,షేక్ రఫిక్, బబ్లు, ఎంఎ అత్తు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్: సీఐ జి.మల్లేష్



**ప్రజాపక్షం/ముధోల్:** నేరాల నియంత్రణకై కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు ముధోల్ సీఐ.జి మల్లేష్ అన్నారు. నిర్మల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ద్వారా ప్రజలకి రక్షణ, భద్రత భావం కల్పించాలనే ఉదేశ్యమని అన్నారు.గ్రామంలో ఎవరైనా వ్యక్తులు అనుమానంగా సంచరిస్తే సమాచారం అందించాలన్నారు. సరియైన ధ్రువీకరణ పత్రాలు,సరైన నెంబర్ ప్లేట్లు లేని మోటార్ సైకిల్ 55,ఆటోలు 6 మొత్తం 61 వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాహనాలకు ఆర్సి,ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు సాయికిరణ్,మోహన్ రావు,బాసర,లోకేశ్వర్ ఎస్ఐలు ముధోల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది.పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించవద్దు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎన్నికలు నిబంధనలు ఉల్లంఘించవద్దని ఎల్లారెడ్డిపేట ప్రజలు సీఐ శ్రీనివాస్‌గౌడ్ ఇరుపార్టీలకు సూచించారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.పిర్యాదులు త్వరితగతిన వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు.స్వయంగా వచ్చి నేరుగా పిర్యాదు చేయాలని అన్నారు.ఎన్నికల నిభందనలు తప్పక పాటించాలని లేదంటే చర్యలు తప్పవని సోషల్‌మీడియాలో దుష్ప్రచరాలు చేయవద్దని లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఇరుపార్టీలు విమర్శలు వ్యంగ్యంగా ఉండవద్దని కోరారు.పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రతినిధులు సీఐ శ్రీనివాస్, ఠాణా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**ప్రజాపక్షం/సోన్:** మండలంలోని మాదాపూర్ గ్రామాలలో శుక్రవారం క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.చర్చిలలో గుడ్ ఫ్రైడే రోజు ఏసుక్రీస్తు మానవ పాపముల కొరకు,ప్రపంచ శాంతి కొరకు కల్వరి కొండపై సిలువ వేయబడినాడని క్రైస్తవుల నమ్మకం ఏసుక్రీస్తును సిలువ వేసినప్పుడు సిలువపై పలికిన ఏడు మాటలను చర్చిలలో క్రైస్తవులు ధ్యానించడం జరిగింది చర్చిలో పాస్టర్ సామెల్ ఏసుక్రీస్తు సిలువ వేయబడి మానవ పాపముల కొరకు చనిపోవడం జరిగిందని బొధించారు. ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు చర్చిలలో గీతాలు ఆలపిస్తూ,బైబిల్ పాఠాలు చదువుతూ ప్రార్థనలు చేశారు.అనంతరం ఒకరి కొకరు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అలాగే ప్రార్థన అనంతరం ఏర్పాటుచేసిన సహపంక్తి భోజనాలు చేశారు.ఈ వేడుకలలో సోన్ చర్చి క్రైస్తవులు, మాదాపూర్ చర్చిక్రైస్తవ సంఘస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

